# స్టార్ యూత్ అసోసియేషస్- చేతన ప్రాజెక్ట్- గుత్తి

## సేంద్రీయ పద్దతుల ద్వారా భూయాజమాన్యము

మల్లికార్జున అనే రైతు ఉప్పరవంక పరివాహక ప్రాంతము, ధర్మాపురం గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతను 11 ఎకరాల మెట్ట పొలంగల చిన్న, సన్నకారు రైతు. మెట్ట వ్యవసాయంపై ఆధారపడిన రైతు ప్రకృతి విపత్తులు, వాతావరణ ఒడిదుడుకులైన అకాలవర్షం, అతివృష్టి,అనావృష్టి , పంటకు అవసరమైన వర్షపు నీరు సకాలంలో అందక పంట నష్టాలు జరగడము పరిపాటిగా మారింది మరియు రసాయనిక ఎరువులు , పురుగు మందులు ఎక్కువగా ఉపయోగించడం వలన నేల స్వభావం మార్పు చెందుతూ మరియు ఈ రసాయనాల ప్రభావం వలన మనిషి ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తున్నది. 2015 వ సంవత్సరం ఏప్రిల్ నెలలో BIRDS వారి సహకారంతో స్టార్ యూత్ అసోసియేషన్ అనే సంస్థ ఆధ్వర్యంలో ఉప్పరవంక పరివాహక ప్రాంతములో చేతన **ప్రాజెక్ట్** వారు గ్రామస్థాయిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలలో మల్లికార్జున అనేరైతు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నేర్చుకున్న అంశాలను తన పొలంలో అనుసరించడము, సేంద్రియ ఎరువుల వాడకము, క్రిమి సంహారక మందుల వాడకము తగ్గించి, కషాయాలను తయారుచేసుకొని పంటలకు ఉపయోగించడం జరుగుతూవుంది. భూసార పరీక్షలను ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి చేయించి అందులో సూచించిన విధంగా సేంద్రీయ ఎరువుల వాడకము, (దిబ్బ ఎరువు, వానపాముల ఎరువు) చీడపీడల నివారణ కొరకు లోతుదుక్కులు, సామూహిక మంటలు మొదులగు వాటిని ప్రతి సంవత్సరం తప్పక పాటిస్తున్నాడు

గొర్రెలు, మేకలను పొలంలో ఒదిగించడం



కొర్ర పంటను పరిశీలించడం



చేతన ప్రాజెక్ట్ కార్యక్రమాల్లో భాగంగా వాతావరణ ఒడిదుడుకులను తట్టుకొనేందుకు చేపట్టిన నేల మరియ నీటియాజమాన్య పద్దతులకు సంబందించిన ప్రయోగ పొలము రైతుగా ఎంపిక చేయడం జరింగింది. ఈ ప్రయోగ పొలంలో కొర్ర పంటను 1 ఎకరాలో శ్రీ లక్ష్మి, క్రిష్ణదెవరాయ, స్వానా, సూర్య నందిని మరియు బోడ కొర్ర వేసుకోవడము జరిగింది. అంతరపంటలుగా కంది 20:1 నిష్పత్తిలో విత్తడం జరిగింది. చీడపీడల బారినుండి పంటను కాపాడటానికి పక్షిస్థావారాలను ఏర్పాటు చేయడము, క్రిమిసంహారక మందులను వాడకుండా వేపనూనెను పంటలమీద స్ప్రే చేసి తెగులును నివారించుకోవడమైనది. ఈ ప్రయోగ పొలంనకు సంబందించి మల్లికార్జున చేతన **ప్రాజెక్ట్** వారి సహాయసహకారాలతో సాంప్రదాయ ఉత్పత్తులను పెంపొందించే దిశగా ముందుకు సాగుతున్నాడు.